చెల్లేటి వెంకటసుబ్బారెడ్డిగారి మరణంవలన ఏర్పడ్డ సీటుకు నామినేషనులు 6 తేది ఎన్నిక 25 తేది.

సిద్దాగుంట సర్కిలు.

నామినేషనులు జూన్ 18 తేదీ, ఎలక్షను జూన్ 30 తేదీ.

జమీందారీ విచారణ సంఘ రిపోర్టు.

జమీందారీ విచారణసంఘ సభ్యులు ప్రతిదినము మద్రాసునందు సమావేశమయి రికార్డులను సాక్ష్యమును పరిశీలించుచున్నారు. జూన్ నెలాఖరున యీకమిటీవారి నివేదిక ప్రకటింపబడునని వూహింపబడు చున్నది.

విద్యుత్ప్రసారముచే వ్యవసాయాభివృద్ధి.

విద్యుచ్ఛక్తి ప్రసారముచే వ్యవసాయమును అభివృద్ధిచేయు విషయమును మదరాసు ప్రభుత్వమువారు కొన్ని పరిశోధనలను గావించబోవుచున్నారు. ఈ విద్యుత్ప్రసారమువలన తక్కువ నీటితో పంటలు పండించుటకును, ఎక్కువ స్థలపాయమును చేయుటకును అవకాశముండునని తెలియుచున్నది.

ఇందునిమిత్తమయి ఈ విషయమున పరిశోధనలం జరిపి అనుభవమును గడించిన డాక్టరు మిశ్రాగారిని సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమునుండి మదరాసు ప్రభుత్వంవారు త్వరలో పిలిపించనున్నారని వార్త తెలియుచున్నది.

డాక్టరు మిశ్రాగారు గ్రామప్రదేశములకరిగి అచ్చటి మెరుపంటల స్థితిగతులను పరిశీలించి కొన్ని పరిశోధనలను గావించెదరట.

క్రిమినల్ ట్రైబ్స్ ఆక్టు రద్దుకావలెను.

——౦౦——

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీలసంఘ కార్యదర్శుల ప్రకటన.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీల సంఘపు కార్యదర్శులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, మద్దూరి బలరామిరెడ్డి గార్లు ఈ సంఘాభివృద్ధిని గురించి ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.

జమ ఖర్చులు.

ఈ సంఘమును స్థాపించిన 1-8-1887 నుండి ఈనెలవరకు 168-8-0 జమా అయినది. ఖర్చు 16-6-6 ఈ మొత్తంలో 150 రూపాయలవరకు రూపాయలవల్లనే వసూలైనది. వ్యవసాయ కూలీలను చేర్చుకొని జీవించు విశ్వవ్యక్తులు నడిపే వారి వసూలు చేయు పద్ధతి గత 4 సంవత్సరముల నుండి రూపాయిసంఘాలను చేరుకొనుచు ఇంతవరకు హెచ్చుఠర్యము వసూలుకాలేదు. పైగా చందా మనిషికి సంవత్సరానికి 0-1-0 మాత్రమే గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలలో వ్యవసాయ కూలీల ఉద్యమము చక్కగా ఫలించినది. సమ్మెలలో చాలభాగము గెలిచినట్లే దాదాపు 100 సమ్మెలు జరిగినట్లు తెలియుచున్నది. ఇందు నెల్లూరుజిల్లాలో 20 సమ్మెలు ఈ లోగా జరిగినవి. 19 గెలుపొందినవి. ఒకసమ్మె కొండ్లపూడి అనే గ్రామంలో 6 నెలలనుండి జయప్రదంగా జరుగుచున్నది. నెల్లూరుజిల్లాలో ఇంతవరకు 900 మంది ఆరా సభ్యులైనారు. పై 150 రూపాయలు 28-12-34 మొదలు 666-9-8 కూలీల ఉద్యమమునకై ఇచ్చియుండిరి. జిల్లా రూపాది సభలందు వ్యవసాయ కూలీ వాస్కులను గూర్చియే తీర్మానములు చేయుచు కృషి సలుపుచుంటిమి. కూలీల కష్టాలు అనేకములు. అందు సి. టి. ఆక్టుబాధ ఒకటి.

సి. టి. ఆక్టు.

ఈ సి. టి. ఆక్టును, రద్దు పరిపించుటకై చేయవలసిన పనినంతయు చేసినాము. కాంగ్రెసు మహాసభ మొదలు తాలూకా రూపాదిసంఘముల వరకు తీర్మానములు చేసినవి. ప్రతి గొప్ప కాంగ్రెసు నాయకునికి ఈ బాధలను వినిపించినాము మద్రాసు మంత్రులందరికి తెలిపినాము. వందల విజ్ఞప్తులను పంపినాము. ఇతర రాష్ట్రముల ప్రధానమంత్రులకు సిటీ ఆక్టు ప్రతులను సవరణ సూచనలను పంపినాము. ముఖ్య మంత్రులసభకు 12-5-88 శ్రీ పట్టాభిసీతారామయ్యగారి ద్వారా తెలుపుకొన్నాము. ఆంధ్ర రాష్ట్రసంఘం, అనేక మునిసిపాలిటీలు చట్టాన్ని రద్దుపరిచమని గోరుచు తీర్మానించినవి. తే 10—5—88 దీన శ్రీ వెంకటప్పయ్యపంతులుగారు చట్టాన్ని తీవ్రముగా ఖండించిరి. ఈ నెలలో తే 12-5-88 దీన హైకోర్టు జడ్జీగా నుండి నౌకరి విరమించుకొన్న శ్రీ ముత్తా సుబ్బరావుగారు, చట్టాన్ని ఖండించుచు నాగరిక హిందూదేశమునకు పనికిరాదని తెలిపిరి. ఇదివరలో హైకోర్టు జడ్జీగా నుండిన దివాన్‌బహదూరు భాష్యంఅయ్యంగారు తే 20-5-88 దీన హిందూ, ఆంధ్రపత్రికలందు తమఅసమ్మతిని తీవ్రముగా వెలిబుచ్చుచు ఈ క్రూరపు చట్టాన్ని త్వరలో అంతమొందించవలెనని ప్రభుత్వాన్ని కోరినారు. ఆంధ్రపత్రిక, హిందూపత్రికలు చట్టాన్ని ఖండించుచు ప్రధానవ్యాసములను తే 20, 18 దులందు ప్రకటించినవి. 4 దవ శ్రీ గాంధిమహాత్మునకు గూడ తెలిపినాము. ముఖ్యమంత్రికి మరల వ్రాసినాము. శ్రీ గాశేశ్వరరావుగారికి జ్ఞాపకపరిచినాము. ఇంతవరకు ప్రధాన మంత్రికి మనసు కరగలేదు.

తెలుగునందు ఒకటి, ఇంగ్లీషునందు ఒకటి రెండు కరపత్రాలు పై సంఘం తరపున ప్రకటించి అందరికి పంపినాము. శాసనసభ్యుల కందరికి అందజేసెదము.

సాల్వేషను కొత్తవారి సెటిల్‌మెంటు.

చెన్నరాష్ట్రములో 56 వేలమంది సెటిల్‌మెంటు జర్లలో మగ్గుచున్నారు. వీరికి భాగ్యవశాత్తు విర్పరచవలెనని ఆందోళన 6 నెలల క్రింద ప్రారంభించినాము. స్థానిక పరిపాలనా మంత్రి కార్యదర్శి వీరికి ప్రభుత్వము సహాయమొసంగని మాయొక్క ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుయొక్క తీర్మానాలను త్రోసిపుచ్చుచు జవాబిచ్చిరి. అతనితో మరల విన్నవించితిమి. పునరాలోచింపమని హోంమంత్రి రాజన్ గారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెనని జవాబు వచ్చెను. ఇంతకాలమైన సిద్ధము ఇది చాల సులభ మైనదని. ప్రభుత్వమునకు వికేమ ద్రవ్యముండదు. పైగా చాల అవసరము. బిళ్లి బంట్రోతులనుండే వాళ్ళనే పురమును కాపాడే సెటిల్‌మెంటు విస్మని కోరినాము. ఈసెటిల్‌మెంటు జర్లలో కొందరు హరిజనులు. వ్యవసాయకూలీల నుండి వీరుండి వచ్చినవారే.

మరల తక్కినవారికి భారతీయ హరిజన సంఘ అధ్యక్షునికి రాష్ట్రీయ హరిజనవాయకులకు విజ్ఞప్తులను పంపినాము. అధికారులను కుసువుగా కదలనంటుంది ఉత్సవిగ్రహాలు నోరుదెరచి మాట్లాడవు. మూలవిరాటు అసలు ఇంటికే చేరనీయదు. కాన పుల్లి గాంధిగారికి వ్రాసినాము. త్వరలో ఏవాసిస్తానని జాబుచేరిన 4 రోజులకే జవాబిచ్చారు. మహానుభావుడు గాంధి మహాత్మునకు మన మంత్రులు జవాబుకూడయిచ్చారు.

తక్కువజీతాల మానికలు.

మంత్రి మునుస్వామిపిళ్లె గారికి నెల్లూరులో విన్నవించాము. ఒక మానిక మార్చింపినాము. మద్రాసుచేరగానే రద్దుచేయిస్తానన్నారు. చేరి 2 మాసాలైంది. జాబుకు జవాబుకూడ లేదు.

మేము మాత్రము నిరుత్సాహ పడడంలేదు. ఈలోగా గోదావరి, గుంటూరు, నెల్లూరుజిల్లాల కలెక్టర్లు వందలకొలది మందిని సిటీ ఆక్టునుండి తప్పించి కొంత ఊరట కల్గిస్తున్నారు.

సింధులో భూమిశిస్తు నిరాకరణం.

10 వేల మంది సిద్ధముగుట.

సింధురాష్ట్రమునే హైదరాబాదు జిల్లా టాండో సబ్‌డివిజన్‌లో 10 వేల మంది ఖరీదార్లు యీ ఫసలీ భూమిశిస్తును చెల్లింప నిరాకరించుచున్నందున విషమపరిస్థితులు జనించినవి. పంటలకున్న ధరలు పూర్తిగ పడిపోయినవి. గనుక భూమిశిస్తును తగ్గింపవలెనని వీరు సింధుప్రభుత్వమునకు విన్నపము పంపుకొనియుండిరి. ఈవిన్నప ఫలితము తేలువరకు పన్నులను వసూలు చేయకూడదనీ, బలవంతంగా వసూలు చేయబూనినచో సత్యాగ్రహాన్ని పూనుకొందుమని ఖరీదార్లు తెలిపిరి.

రాయలసీమ కటువువారం.

జూన్ తే 8 ది మొ॥ తే 15 ది వరకు

ఆంధ్రదేశమంతటను సభలు జరిపి విరాళములను పోగు చేయవలెను.

భూలోకంలో ప్రళయం!

దేవలోకంలో కలకలం!

నారద రాయబారం!

భూలోకంలో మానవులంతా ప్రాణాలు అరచేతపట్టుకొని బ్రతుకాశ వదులుకున్నారు. భస్మాసురుని ఘోరాలకి హద్దూ పద్దూ లేకుండావుంది. ఎక్కడచూచినా నీరుగ వెంటనే, ఏమౌతుందోనని వరభస్మ రాక్షసుడే, ఎవరినోట విందామన్నా అదే కథ ఘోరకథలే.

దీనికి గత్యంతరమేమిటి ఇలా మానవలోకమంతా భస్మాసురుడికి బలికావలసిందేనా? ఈ రాక్షసశక్తి అణచటానికి మానవమాత్రుడికి ఎవరికి తరం? ఇక భగవంతుడూరుకుంటే ప్రపంచ గతి ఏమిగాను? అని భూలోకమంతా గజగజలాడిపోతోంది!

అయ్యబాబోయ్ ఇంతటి విపరీతం ఎక్కడా కని విని ఎరగమే! పూర్వంకూడా ఎంతోమంది దుష్టరాక్షసులు భూమిలో చెలరేగి వారియొక్క బాహుబలంచేత వారియొక్క బుద్ధిబలంచేత ఎంతెంతో ఘోరాలు చేశారుకాని వారందరిలోనూ ఈమాదిరి వరశక్తి సంపాదించిన రాక్షసుడూ లేడు. ఇంతటి ఘాతకమయిన వరాలిచ్చిన దేవుడూ లేడు.

అన్నన్నా ఈ భస్మాసురుడికి ఇలాంటి వరం కోరటానికి ఎలా బుద్ధిపుట్టింది. అలాంటి కోరిక తీర్చటానికి శంకరుడికి కేలా మతి పోయింది? ఇంకటి మహాఘోరం కళ్లెదుట జరుగుతోంటే, మిగిలిన దేవుళ్లన్నా కాదన్నవాళ్లు లేరే.

ఇవ్వాళ్ల భూలోకం పనిపట్టుకున్నాడు, రేపు యమ కాయకి దేవలోకానికే వేంచేస్తాడు. అప్పుడు ఎవర్ల ఏమవుతుందో ఏమిటోనని ముందుగానే ఈముప్పు తప్పే ఉపాయం ఆలోచించాలి ఈ ఉపాయానికేముంది వెళ్లి ఆర్థిగవంతుడికి కాళ్లమీద పడి రక్షణ కోరుకోవటమే.

ఈపని కందరూ కల్లటమెందుకు, సమర్థుడైన వాడొక్కడు వెళ్లితే చాలు కార్యసాఫల్యం చేకూరటానికి. ఈ కార్యభారం ఎవరిమీద పెడితే బాగుంటుంది? అనుకోవాలి!

తలపు తలచినంతలోనే కనిపించాడు. ఈపనికలనికంటే సమర్థులు వేరెవ్వరూ లేరు. అరని వెలాగైనా ఒప్పించి రాయబారం పంపితేగాని ఇక దేవలోకపు సమాచారాలు.

[ఆంధ్రాటాకీస్ వారి మోహినీ భస్మాసురలోని విశేషాలు]

—ఒక విలేఖరి.

భారతజాతి రక్షణ విషయమై కాంగ్రెస్ వర్కింగు కమిటీవారు అత్యంతశ్రద్ధతో పని చేసెదరు.

నెల్లూరు ముచ్చట్లు.

(విమర్శకుడు)

నెల్లూరు గవర్నమెంటు ఆసుపత్రి.

రోగికి స్వంత పరిచారకుడు వుండాలంటే దినమునకు 4 అణాలు కట్టవలెనంటే దీనికోసం లకు పరిశుద్ధమైనపరిచారము లేకుండావుంది.

డి. యం. ఓ. గారూ!

మన ఆసుపత్రి విషయాలు గోడలమీద ప్రకటనలవరకు వ్రాశాయి అవసరదర్శిగారూ, యిా గందరగోళానికంతా ఏమపుకుకు ఎక్కో గమనిస్తారా?

డి. ఇ. ఓ. గారూ!

ఏమి టా దన్న లేని స్కూల్లో యిన్‌స్పెక్టరు గురించిగోల! టీచర్లగోడు కాస్తవినికి క్షమించుకోని ఆయన్ను ఇంకో శంకతనా ట్రాన్సుఫరు చేయకూడదూ?

కావలి ఉదయగిరి బస్సు:

కావలి- ఉదయగిరి లైనులో ట్రాఫిక్కుకు తగినన్ని బస్సులు లేకుండా వున్నాయి బస్సులు బయలు దేరడం కండక్టరుగారి చిత్తాను సారం అధికారులు దీన్ని సర్దుబాటు చేయాలి.

ఖద్దరు చూస్తే బెదురా?

19-5-38 వ తూమాటి వెంకటప్పనాయుడుగారు ఒక అదార్య కేసులో కనిగిరి తహశీలువారి కోర్టులో ప్రాసిక్యూషన్ తరఫున హా కీ రుగా ఖద్దరు దుస్తులతో హాజరుకాగా, తలగుడ్డ లేదను నెపమున కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టుకేసుము క్రింద అప్పుడే కోర్టులో రూ 6లు జరిమానాగాని, అది చెల్లించని పక్షాన 7 రోజులు విదికైదుగాని విధించినారట.

అత్తివరంపేరు

రెవిన్యూఇన్‌స్పెక్టరుగారూ!

రైతుల గోడువినకుండా కేసే సంపాదనలో వ్యాజ్యలు సాగుతుంటేగాని, యిా విధంగా రైతుల గోడుగోడనిపిస్తే దేవుడు మెచ్చుకోడు. అయ్యా, ఇకనైనా పాతపద్ధతి మానుకొండి విషమపరిస్థితులు జనించడానికి అవకాశం కల్గించకుండా.

టీపార్టీ:

26 తేదీన నెల్లూరు పురపాలక సంఘ అధ్యక్షులకు అన్యశైర్య బృందంవారు టీపార్టీ యిచ్చారు. సన్మాన పత్రరత్నాలు కొంతమందికి ఇచ్చినారే. సన్మాన పత్రరత్నాలకన్నా ఎలక్షన్ గొడవనుండి అన్యశైర్య బృందంవారి స్టేటుమెంటు లనిపూట ఒప్పియుండేదని కర్కోట ఏ. బి. రెడ్డి గారన్నారు.

మల్లప్ప కాలువ:

ఎండాకాలంలో యిా కాలువ రోడులకు పెద్ద రిజర్వాయరైపోయింది. వానలకే ఒకసారైనా చెరువునిండకపోతే కొంతకు కొంతైనా రోడుల బాధతగ్గగలదు మరేదియూ నివారణకొరకై ఎంతో డబ్బుఖర్చు చేస్తుంటే ప్రభుత్వంవారు యిాచిన్నకార్యానికి పూనుకుంటే టౌనుకు ఎంతో మేలుచేసినవారౌతారు. ఇంజనీయరువారు ఇందుకు ఏలాటి అడ్డుపుల్ల వేయకూడదు. కమీషనరుగారు యిా విషయంలో తగు శ్రద్ధవహించాలి.

రాయలసీమలో కరువు

భో. పట్టాభిసీతారామయ్యగారి విజ్ఞప్తి

తుంగభద్రలో జేసిన తీర్మానాలలో ఒకటి అమలుపరచబడినన్నది. ఈ తీర్మానం ఏర్పడించి అందరమూ ఆకర్షించకపోయినా అందరికీ వచ్చు కెవ్వరకలసిన విధాయకం మనస్సైయున్నది. ఇది రాయలసీమలోని మూడు జిల్లాలలోను శాంతస్థాన్ని క్షామపరిస్థితులకు సంబంధించింది. ఈ కరువు విశాలమనేది లేకుండా కరువుగా వస్తూ వుండుటవలన, ఆ జిల్లాలవారికి యీ దఫా కరవు దుస్సహముగావున్నది. ప్రభుత్వంవారు వెంటనే నిర్ణయించి వివారణోపాయములను జేబట్టి వస్తేతప్ప అటటి దుర్భర పరిస్థితులు ఎప్పటివలెనే యాబ్బని ఫామిన్ కోడ్డులో (Famine Code) వియమములు, నిబంధనలు ఏమాత్రమూ పదలించటానికి వీలులేనివి కావటంవలన ఆపలు కోర్డునా సంస్కరించనిదే ఏ మంత్రిగర్గమైనప్పటికి మేలు జయలేదు. ఇందుకు దృష్టాంతం:—పనిదేసే క్యాంపుకు బండలాది పనివార్లు దూరదూరాలనుంచి వచ్చి రావలసివుంటుంది. రోజ్లా కాళ్ళు పగుల గొట్టేపనికి కూలీలకిచ్చేది అయకానులు, వీరుకానులూను. ఈ డబ్బులైనా పూర్తిగా కూలీలకు ఇవ్వకపోవటమే కాక కూలీలమీద పేత్రీలుకనే ఒత్తిడి, ఇవన్నీ ఇట్లావుండగా సీటి యెద్దడితో బాధపడుతూ యీ క్షామపీడితులు మందు యొంతలో కాస్తైనా నిలుచుటకు తొర్రిలలో వెట్టుక అయినాశేక అయిచాలుపైన్ను నడచి, క్యాంపులకు వెడుతున్నారనే విషయం కంటకంగా వున్నది. క్షామ నివారణకోసం మారుబు తర్వింపుచేసా కాగుండును. వైజాగులో యిటువంటి పరిస్థితులే వున్నప్పుడు వైజాగు పరిభుత్వంవారు అయిశర్లలో 60,000 నుంచిపిర్లో బావులు తర్వించారని తెలుస్తున్నది. క్షామ నివారణకు బావులు తర్వింపు పని తలపెట్టడంలో క్షామపీడితులకు పని కల్పించి కార్యకంగా మంచినీరు చూనం చేసినట్లవుతుంది. కాని ప్రస్తుతం వున్న ఫామిన్ కోడును సవరిస్తేనేగాని యివన్నీసాధ్యం కావు. కనుక కోడును సంస్కరించేటందుకు అయిదుగురు అధికారులు ఏడుగురు అధికారేతరులు కలిగిన ఒక సంఘమును పరిభుత్వంవారు నియమించియున్నారు.

ఈ సంఘంవారు సమీక్షించి సిఫారసులు చేయగా ఆ సిఫారసులు పరిభుత్వంవారి ఆమోదం బడసి అన్నీ అమలులోకి వచ్చేటట్లేటికి యీకాటకమొక్క తీవ్రత చల్లారటమో, అన్నవస్త్రములకే బగి పోవటమోగాని జరుగనచ్చును. కనుక యిప్పుడే మన కర్తవ్యం మేము యీక్షామపీడితులపట తగిన సహాయం చేయవలసియున్నది. సర్కారులవారన్న తామే గుర్తుంచి అవస్థలోవున్నను యీ ప్రాంతములలో గుంటూరుజిల్లా కొండ్లు తాలూకాలలో తుపాను బాధ కలిగినప్పుడు ఆకేక పరియాసలకోర్చి విరివిగా ధనసహాయం చేసిన మాట గుర్తుచుకో కలేవు. ఉపకారికి ప్రత్యుపకారం చేయవలెనను భావమేగాని దుర్భర క్షామమనకు లోనైనకాని యొడ సోదరభావము కనపర్చకలసిన వుంటుంది. ఆంధ్రదేశంలోవున్న ప్రతి కాంగ్రెసు సంఘమున్నూ, ప్రతి మునిసిపల్ సంఘమున్నూ గతిరులున్నూ విశాఖములు, చందాలుబార్సుచేసి ఈ ల్రేసులు పంపవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను. క్షామపీడితులకు పెంటనే అవసరమగు సహాయమాచేయుటకును కొంత కార్యకర్తలు

పరిస్థితిని పరిశీలించుటకును యీనిధి వినియోగింపబడును. వివిధావిధి పరిహార్యబడునిమ్మని, రాయలసీమలో మిగతా రెండుజిల్లాల వారున్ను, కోస్తా జిల్లాలవారున్ను శక్తించవ శేష క్షామ బాధితులైన మన సోదరులకు వారి కిష్టసమయంలో సాయపడవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

రాయలసీమ యువజన మహాసభ.

జూన్ 4 తేది నుదవపల్లెలో జరుగును.

శ్రీకృష్ణ రక్షణ సంఘము వారి జనసామాన్యమున

మన రాయలసీమ దుర్దశకు ముఖ్యకారణము యువజన సంఘాలు స్థాపింపబడక పోవుటయే, దీనాది దీనులగు రాయలసీమ కార్మిక, కిష్టక బాధలు అంతకంతకూ పెరిగిపోవుటకు కారణము యువజనసంఘాలు లేకపోవుటయే.

రాయలసీమలో ప్రకృతిసౌందర్యము, ఈ ఐతిహ్యాలు, ఈ సంస్కృతిసంస్కారాలు ఈ భూలోకస్వర్గము మొదలు కారణము యువకుల నిష్ప్రయోజకత్వమని చెప్పకతప్పదు. యువకులకు వివిధోద్యోగ బాధ్యతలు వహించాలి. సంస్థలు పెరగాలి, ప్రతి వ్యక్తినీ ప్రభుత్వమే పోషించాలి. యువకుల శక్తులన్నిటిని, మూడవశ్వాసకాలు, రాబోయే తిక్కాలను పోగ్రోలాలి అన్నివిధాల స్వాతంత్ర్యము కావాలి; రాజకీయ స్వాతంత్ర్యమేగాదు ఆర్థిక స్వాతంత్ర్యము కూడా రవ్వి తీరాలి.

ఇట్టి యువజన సంఘాలు మన రాయలసీమ వృద్ధికోగాదు. ప్రపంచ పౌన్నత్యమునకైనను పనికి రావలెను. రాయలసీమలో యువజన మహాసభ యిందులకే జరుపబడుచున్నది.

ప్రతిశాలూకాకు పాతికనిభ్యము కమండి, ప్రతినిధి రుసుము రూ 1 బస చుచికము. అందరు యీ సభలో పాల్గొనాలని ప్రార్థన.

అధ్యక్షులు: యస్. సంజీవరెడ్డిగారు
(ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంయుక్తకార్యదర్శి)
ప్రారంభకులు: ఆచార్య రంగాగారు.
అహ్వాన సంఘాధ్యక్షులు: కే వి రాము
కృష్ణారెడ్డి, యం. ఏ., బి ఎల్., గారు
(అనంతపురంజిల్లా యువజన సంఘాధ్యక్షులు)

పుదవపల్లె, 23-5-38 } డి. ఎస్. వల్లభరావు, కార్యదర్శి
శ్రీకృష్ణరక్షణ సంఘము.

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల మహాజనసభ.

ఆహ్వానము.

తొమ్మిది గోదావరిజిల్లా గ్రామోద్యోగీయ సంఘం ఆహ్వానంపైన 5-6-38 తేదీ ఆదివారంనాడు ఉదయం 8 గంటలకు పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం గ్రామంలో గ్రామోద్యోగుల ధరవహించు ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల మహాజనసభ జరుపబడుచుంది. కావ గ్రామోద్యోగులందున్ను, అభిమానులందున్ను, కార్య కర్తలు, జిల్లాసంఘం ప్రతినిధులన్న దయచేసి, సభలో పాల్గొని సభ జయప్రదముగా జరుగుటకు తోడ్పడ ప్రార్థితులు.

వి. చిదానందం, కార్యదర్శి.
ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగీయ సంఘం.

మరా:—భీమవరం స్టేషను గుడివాడ, భీమవరం, నిడదవోలు, నరసాపురం లైనుల కైశ్యేజుక్షనుం. ఉచిత భోజన వసతులు ఏర్పాడుచేయబడును.

ఉత్తర ప్రత్యుత్తరములు యీ చిరునామాకు పంపవలెను.

పాలూరి వెంకటశివరావుగారు.
కార్యదర్శి.
భీమవరం తాలూకా గ్రామోద్యోగుల సంఘం,
భీమవరం, పశ్చిమ గోదావరిజిల్లా.

ఈసారి ఆంధ్రప్రేక్షక మహాజనుల

"ఆహా!—హా!!—ఓ హెూ! హెూ" లన్నీ

* ఆంధ్రా టాకీసువారి *

మోహినీ భస్మాసుర

ఆంధ్రదేశపు చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత పొంది, అపూర్వ సుందర ప్రకృతికి ఆలయమైన

ఆరంపా మహారణ్య ప్రాంతాలలో!...

ఆంధ్రదేశంలో అతి సుందర గాయకులని పేరుపొందిన

దాసరి కోటిరత్నం, తుంగల చలపతిరావుల అమృతగాన ఝరితో!...

"చల్ మోహనరంగ"లో ఆంధ్రదేశమంతటికీ అల్లారుముద్దు తార—

పుష్పవల్లి యొక్క—అపూర్వ మోహనరూపంతో!

అతి సుందర నృత్యములతో!!.....

ఆంధ్రదేశపు ఫిలిములన్నిటిలోనూ అద్వితీయమున్న నా పాత్రలైన సావిత్రి, లవకుశ, అసనూయా, ధృవ, "చల్ మోహనరంగ" మొదలగు అనమాన ఫిలిములను ఆంధ్రులలో కానికి అర్పించి, ఆంధ్ర ప్రతిభను దేశముల చాటినమేటి!—

సి. పుల్లయ్యగారి డైరెక్షనుక్రింద తయారైన తెలుగు టాకీ!

అతి త్వరలో ఆంధ్రదేశమంతటా విడుదల కానున్నది!

Sole Distributors:-

London Eilm Eachange,
184. Mount Road, MADRAS.

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రచురణ.

డెల్టా జమీన్ రైతులకు హెచ్చరిక.

సుంకర సూర్యనారాయణ, బి. ఏ.,

(ప్రధానకార్యదర్శి, కృష్ణాజిల్లా రైతుసంఘము, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు, రైతు, సంఘముల సభ్యుడు.)

1846, 1847 ఫసలీలకు శిస్తు రెమిషన్ ఇచ్చుటలో ప్రభుత్వమువారు కృష్ణా గోదావరి డెల్టాలలోని జమీన్ రైతులకు ప్రత్యేక అన్యాయము చేసిరి. రైత్వారీ గ్రామాలలో 1929 సం॥ రీసెటిల్మెంటు హెచ్చింపులను పూర్తిగా తగ్గించుచూ, జమీందారీ ప్రదేశాలలో రీసెటిల్మెంటు సంవత్సరమగు యూరానికి రు 5-0-0 లు నుండి రు 6—4—0 లకు హెచ్చింపబడ్డ నీటితీర్వ రు 5-12-0 లకు మాత్రమే తగ్గించిరి. అనగా రీసెటిల్మెంటులో యూరానికి రు 1-4-0 లు హెచ్చించి రెమిషన్ రు 0-8-0 మాత్రమే యిచ్చిరి.

1846 ఫసలీ రెమిషన్, ప్రజలకు బాధ్యులుకాని బ్రిటిషు సామ్రాజ్య వాద ప్రతినిధు లిచ్చినది. కాని 1847 ఫసలీ రెమిషన్ అన్ననో ప్రజలకు బాధ్యులైన కాంగ్రెసు మంత్రివర్గము వారిచ్చినది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు చేసిన అన్యాయమే ప్రజాప్రతినిధులును రైతు శ్రేయోభిలాషులును చేయుట విచారకరము, సహింపరానిది.

1839 ఫసలీ రెమిషన్ ఆర్డరులో జమీందారీ రైతులయెడ యీ భేదమునకు కారణముగా జమీందారీ ప్రదేశాలలోని భూములపై నీటితీర్వ ప్రత్యేకం నీరుసప్లయి చేసినందుకుగాను పుష్కలమగు ప్రతిఫలము వచ్చినదనియు అందుచే రైత్వారీ భూములకిచ్చు సదుపాయము యివ్వనక్కరలేదనియు బ్రిటిషు ప్రభుత్వప్రతినిధులు చెప్పిరి. 1847 ఫసలీ రెమిషన్లో కాంగ్రెసు మంత్రులు యే కారణమును తెల్పలేదు. కాని వారునూ ఆ కారణమే నూచించుచో, దానికి సమాధానమది- పల్లపుభూములకు నీటిసప్లయి విషయమున జమీందారీ ప్రదేశాలకును రైత్వారీ ప్రదేశాలకును భేదంలేదు. పైన ప్రభుత్వంవారు చెప్పిన కారణమే న్యాయమైనచో, నీరు తీసికొనక పోయినచో జమీన్ రైతు నీటితీర్వ చెల్లించనక్కరలేదు. కాని పద్ధతిప్రకారం జమీన్ దారీ రైతువాడ రైత్వారీ రైతువలెనే పల్లంగారిజిష్టరయిన భూమికి నీరు తీసికొన్నను తీసికొనకపోయినను నీటితీర్వ చెల్లించితీరాలి. పల్లం భూమిని మెట్టగా మార్చుదలచుకొన్నచో జమీన్ రైతు రైత్వారీ రైతువలెనే ప్రభుత్వపు అనుమతి పొందవలెను. అనగా పల్లంగా రిజిష్టరయిన భూముల ను ప్రభుత్వం మెట్టగామార్చి రిజష్టరు చేయవలెను. అట్లు రిజిష్టరు మార్చనిచో నీరు ఉపయోగించక పోయినను నీటితీర్వ తప్పదు. కనుక నీటిసప్లయి విషయమున రైత్వారీ రైతునకును జమీన్ రైతునకు యెట్టి భేదములేదు.

రైతుదృష్టిలో చూచినచో 1929 సం॥ రీసెటిల్మెంటు హెచ్చింపు రైత్వారీ రైతుకన్నా హెచ్చు జమీన్ రైతులు, అధిక బుణభారముతో కృశించుచున్న జమీన్ రైతుల కెక్కువ కష్టదాయకము. కాంగ్రెసు మంత్రులు రైతుదృష్టిలోనే చూడాలిగనుక జమీన్ రైత్వా

కాంగ్రెసు హయాంలో పోలీసు రాజ్యం.

కః॥ సత్యనారాయణగారు

కాంగ్రెసు మంత్రిత్వం స్వీకరించగానే లంచగొండితనం కొంత తగ్గనైనా తగ్గుతుందని చాలా మంది ఆశపడ్డారు. కాని రోజురోజుకూ ఎక్కింత హెచ్చుతుంది గాని తగ్గలేదన్నసంగతి మాత్రం చాలా విచారంగావుంది. రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు లంచగొండితనం, అధికార దౌర్జన్యం ఎక్కడ కనబడినా విచారించి పైకి తెలియపరచవలసి ప్రచురించేరు. అదనుపాటిగా పీరవుడల గ్రామకాంగ్రెసు సంఘంవారు, పోలీసు దౌర్జన్యం గురించి విచారణచేసి తెలియజేసేరు. ఈ ప్రాంతపు శాసనసభ్యులైన పాకేటు గురువుగారు విచారణచేసి వాస్తవాలను ప్రచురిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగారు విచారణచేసి వాస్తవాలను ప్రచురిస్తున్నారు. గవర్న మెంటుకు తెలియజేసినాగాని ఇంతవరకు ఎట్టి చర్యగాని, నిష్పాక్షిక విచారణగాని జరగలేదు. ఆ పోలీసులు మరింత విచ్చలవిడిగా సంచరిస్తున్నారు.

పోలీసు రాజ్యం ఇలా నిరంకుశంగా, నిర్భయంగా, నిరాఘాటంగా జరుగుతూనే వుంది! కాంగ్రెసు గవర్న మెంటు పోలీసువారి చర్యలను చూస్తూ వూరుకొనేవుంది!! ఇకేనా లంచగొండితనాన్ని నిర్మూలించడం!

రీ రైతులమధ్య తాము సహాయము చేయుటలో యీ భేదం కల్పించడంచే రైతులకు వారియెడ అనుమానం పుట్టిస్తోంది. కనుక యీ కృత్రిమ భేదాన్ని వెంటనే తొలగించాలి. అందుకు కాంగ్రెసు, రైతు, సామ్యవాద, యువజన సంఘ సభ్యులు వెంటనే ప్రభుత్వంవారి పైఅన్యాయము పట్ల తీవ్రఅసమ్మతిని తెల్పుచూ ప్రతిగ్రామములోనూ రైతులసభలు పెట్టి ఆందిక్రింది విధముగా తీర్మానించి వెంటనే మద్రాసు ప్రభుత్వమువారి రివిన్యూశాఖ కార్యదర్శిగారికి పంపాలి- అందుకు నకలునహా జిల్లారైతు సంఘాలకు, పత్రికలకు కూడా పంపాలి.

"1847 ఫసలీకి శిస్తురెమిషన్ రైత్వారీగ్రామములలో రీసెటిల్మెంటు హెచ్చింపులను పూర్తిగా తగ్గించుచూ, కృష్ణా గోదావరి డెల్టాలలోని జమీన్ దారీ భూములపై రీసెటిల్మెంటులో రు 5-0-0 నుండి రు 6-4-0 హెచ్చించిన నీటి తీరువ రు 5-12-0 కు మాత్రం తగ్గించి యింకనూ రీసెటిల్మెంటు హెచ్చింపు రు 0-12-0 తగ్గించకపోవుట అక్రమము, అధర్మమని అభిప్రాయపడుచూ 1848 ఫసలీరెమిషన్ యేర్పాటులలోనైనా, అన్యాయమును, అక్రమమునైన జమీన్ రైత్వారీ రైతుల మధ్య యీ అవసర కృత్రిమ భేదమును తీసివేయవలసినదిగా యీ సభవారు మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గమువారిని కోరుచున్నారు."

పై తీర్మానములే అన్ని గ్రామ, తాలూకా, కాంగ్రెసు, రైతు, సామ్యవాద, యువజనసంఘములునూ, ఇతర ప్రభుత్వ వారికిని, జిల్లా రైతు సంఘములకునూ, పత్రికలకునూ, పంపవలసినది. జిల్లా, రాష్ట్ర, రైతు, కాంగ్రెసు, సంఘములు వెంటనే ప్రభుత్వమువారి అన్యాయమును తొలగించు నట్లు చూడవలెను.

ఉ॥ విశాఖపట్న జిల్లా రైతుమహాసభ.

ప్రదర్శనముల ఏర్పాట్లు.

ఉత్తర విశాఖపట్నం 4 వ జిల్లా రైతు మహాసభ చూచి రైతుసేవాసంఘ జూన్ నెల తే 11, 12 నెలలో జరుపుటకు నిశ్చయింపబడి దాని తాలూకా ఆహ్వాన సంఘముగూడా యేర్పడినది. ఈ సభలతోపాటు వ్యవసాయక, పారిశ్రామిక ఖద్దరు వసతులు పన్నుగా యేర్పాటుచేయుటకు వీలగునట్లు ఆయా తాలూకాలనుండి వచ్చే ప్రతినిధుల సంఖ్య ముందుగానే ఆయా తాలూకా రైతుసంఘములు మా కార్యాలయమునకు తెలియజేయ ప్రార్థన. ఈ సభలు జయప్రదముగ జరుగు యేర్పాట్లను చేయుటకు వచ్చే ప్రతినిధులను సగౌరవముగ ఆహ్వానించుటకుగాను, రైతుసేవాదళ శిబిరమునూ రైతుసేవాసంఘ తెరువబడును. గాన పై సేవాదళములో చేరదలచుకున్న రైతు సేవకులు, యువకులు వారి దరఖాస్తులను మా కార్యాలయమునకు యీ నెల తే 30 తేదీలోగా అందజేసిన ప్రయాణ ఖర్చులు అంపబడును.

ప్రదర్శనములకుగాను రాదలచుకొన్న వ్యవసాయ పారిశ్రామిక ఖద్దరు వ్యాపారస్తులు ముందుగా తెలియజేసిన తగిన వసతులు యేర్పాటుచేయబడును. ఉత్తర ప్రత్యుత్తరములు యీ దిగువ చిరునామాకు పంపప్రార్థన.

గరిమెళ్ల వెంకటరమణమూర్తి.
ఆ॥ సం॥ కార్యదర్శి.

ఉ॥ వి॥ జిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గసభ.

మాసిలో తే 28-5-38 దీ జరిగి క్రింది తీర్మానములు గావించబడెను.

స్థానికంగా రైతులలో ప్రజామోదంగల అభ్యర్థులను జిల్లాసివిల కోర్టుగాను నిర్ణయించక వివిధ ప్రాంతములలో ప్రజాభిప్రాయం తెలుసుకొనుటకు యెట్టి విచారణలు జరుపక, యీ సభ్యకేంద్రబడిన సూచనలు యీసంఘమువారు ఖండించుచూ పరిస్థితులు వినమించకముందే, పునరాలోచించి, కాంగ్రెసు విజయమునకు ప్రజాభిప్రాయమునకు అనుకూలంగా అభ్యర్థులను నిర్ణయింపవలెనని జిల్లా కాంగ్రెసు సంఘమువారిని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిని కోరుచున్నారు.

చిట్టివలస కార్మికులు తమ హక్కులకై యజమానులతో సాగించుచున్న, పోరాటానికి యీ సంఘమువారు అభినందించుచూ వెంటనే ప్రభుత్వము యీ సమ్మె అంతరింపజేసి, తొలగించిన కార్మికులను పునరుద్ధరించి, వారుకోరిన సౌకర్యములు కలుగజేయవలెనని యీ సంఘమువారు కోరుచున్నారు.

మాకున్న సంస్థానరైతులు శాంతముగా సాగిస్తూయున్న సత్యాగ్రహమునకు వారి ధైర్యసాహసములకు అభినందించుచూ, త్వరలో వారి జయమును కోరుచు తీర్మానించుచున్నారు.

4 వ జిల్లా రైతుమహాసభ చూచి రైతుసేవానుపర్ద జూన్ తే 11, 12 దులలో జరుపుటకును సభలతోపాటు వ్యవసాయ పారిశ్రామిక ఖద్దరు ప్రదర్శనములు జరుపుటకు నిశ్చయించి, సభలు జయప్రదముగా జరుగుటకై తగిన యేర్పాటులు చేయుటకుగాను ఆహ్వాన సంఘముగా నిర్ణయించడమైనది.

నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధనివార్యమని.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారకోలును, పోట్లపోగొట్టును, కీళ్లను భేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, నురగను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.



శ్రీమాన్ పండిత చక్రవర్తి శ్యామయ్యంగారు,
నెల్లూరు మున్సిపల్ ధర్మాయుర్వేద వైద్యాలయప్రధానవైద్యులు ఇట్లు వ్రాసిరి:—



వైద్యం పెంచల నారసింహుని
పెంచలు చర్మరంజన్ (రిజిష్టర్డు)

చర్మరోగముల కిదియే మొదటి దివ్యౌషధము. వాయుమధివముపలన కనుగొంటిని. ఒక్కపూతలోనే గుణమియ్యుచున్న సొమ్మువారము.

చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు

సర్కారు, జమీందారీ భూమిశిస్తు పోలికలు.

ఎస్టేటు ల్యాండు అక్టు రైతు పురోభివృద్ధికి భంగకరము.

అగస్త్యరాజు సుబ్బరాయుడుగారు.

భూమి పాడుబడి పోకొంటవారు రాజ్యా
ర్థశాస్త్రవేత్తలు (ధార్మికావశ్యకములు గానాది రోగము
గానాది) యిచ్చుట ఆదిగాదారణ ప్రభు
త్వమాతృమాయొక్క అస్తిత్వములను కాపాడి
దుష్టులదండించి భద్రతగా చేయుటకు అందరి
కంటె రాజాను యొక్క శక్తిమంతునిగా వో
ర్వుకుని ప్రజలిట్లు వానిమ్మయిందోం భూమి
పంచియిస్తూ కర్షకి అందరి భూములపై పరి
తము పొందువారు గనక రాజుపై భూపతిగని
చేయు. వేదయుగ కాలమందిప్పటికంటె అసంఖ్యా
కములైన పన్నులుండేవు. ఒక పాడుబడిభూమి
పన్నుమాత్రమే యుండెడిది. ఆదియందు వికరపు
మహాకూలములో 1/6 భాగము మాత్రమే యుండి
నట్లు చరిత్ర తెలుపుచున్నది. ఇప్పటింకకాలమో
జరిగేదిగాని ఈస్టుఇండియాకంపెనీ ఈదేశము
పట్టుకొన్న కార్యసంపాదనకు ప్రారంభించుటకు
మందుయుండు మధ్యకాల పాలకుల దౌర్బల్యమును
బట్టి ఈ పరిపాలనాధారము ఆధారపరుచుండి
నది మద్రాసు రాష్ట్రమున బ్రిటిషువారి ప్రాంత
ములకే కాకుండ రాజ్యములందు ప్రబలముండి
శిస్తులు కాబట్టుకొనుటకు వారలంచేంచిన మూ
డులు రైతువారిపద్ధతి, జమీందారిపద్ధతి యని
రెండువిధములు. రైతువారి పద్ధతిమనగా పరో
క్షమున స్వంతముగా ఉద్యోగులనేర్పరచి ప్రజల
నుండి శిస్తులు వసూలు చేసుకొనుట- జమీం
దారీ పద్ధతియనగా కొన్నికొన్ని గ్రామసమూహ
ములకొక నిర్ణయశిస్తును యేర్పరచి అయ్యగారను
కున్నపాయకులనుండి వసూలుచేసి చెల్లించుట
ఒకానొక వ్యక్తికి అధికారమిచ్చుట యగును
కాబట్టి మొదటి రైతువారి పద్ధతియందు గవ
ర్నమెంటు వారలంచేంచిన భూమి శిస్తుపద్ధతిని
కొంత సంక్షిప్తముగా తెలియజేయుచున్నాను.
అటుల జమీందారిపద్ధతిని గురించి వివరింతును.

రైత్వారీ భూమిశిస్తు.

ఈస్టుఇండియా కంపెనీ పరిపాలన ప్రార
ంభములో రైతువారి భూములశిస్తు గమనించిన
యడల ఒకవియయమయినే హెచ్చుమాత్ర తగ్గుదల
అన్యాయములకు అధికార్లు దయాదాక్షిణ్యము
లపై ఆధారపడుచూ యుండ్నందున 1766 సం॥
సేలంజిల్లాలో రైతువారి పద్ధతి మొదట నిర్ణ
యించి శిస్తు కాష్వితమ్ చేయ నుద్దేశించినట్లు
"బర్నల్ కిడు"గారు ప్రకటన చేయువారు
దానికే "సర్. థామస్‌మన్రో"గారు కూడా
అమోదించిరి. తదుపరి 1806 సం॥ సేలం సెటిల్
మెంటు అధికారులుగారు కాష్వితి పయిసలాది
ప్రాంతములకూడా చేసిరిగాని అనుభవ రాహిత్యం
18.8 సం॥ ప్రతిసంవత్సరం పయిసలాది Jamma-
bandi పద్ధతి రద్దుచేసి రైతు భూమి ఉండిన భూ
మునుసంబంధించినట్లుగును. గనుక కాష్వితి పయిసలాది
మంచిదని కొన్నిలు మొంబయి గవర్నమెంటు వారి
యంశ. థామస్‌దొరగారు తెలిపిరి.

1855 సం॥ ఆగస్టు 14 వేదీకల రెండు 261 సం
ఖల గవర్నమెంటు ఆర్డరులో మద్రాసు రాజ
ధానిలో పాలనాలు యావత్తు సర్వేజేసి సెటిల్
మెంటు చేయుటలాదని నిర్ణయించబడినది. ఇది
పూర్తిగాను అనుభవ రాహిత్యముచే కలిగెడిది మహా
శిస్తులు నిర్ణయించుటకు మధ్యకాల పాలకులు
అనగా ఇవ్వు సంవత్సరములు 1838 సం॥ మొక్క
లకరవు 1876-78 (ఛాతకరవు) ఈరెండు కరవు
లలో పరిపరిగా 1½, 40 లక్షల జనులు అన్నంలేక
చనిపోయిరి.) ఈ విధముగా పలులు నిర్ణయించి
కొన్ని మినహాలు చేయగా,

మద్రాసు రాజధానియందు.

సం॥	సెటిల్	అపరిమితమాలు	శిస్తు
1873—74	రు 5—12—0		రు 1—0—6
1874—75	,, 7—14—0		,, 1—1—0
అనుభవ మానాలు గానాని		శిస్తు	
రు 25—7—7		రు 6—14—10	c/28
,, 28—8—8		,, 8—6 4	

ఏర్పరచి మొదటి సెటిల్ మెంటులో చేయబడి
0/60 గా పరిగ్రహించిన ప్రకారమే నిర్ణయించి
కాని యింకను శిస్తు ఉన్నదిగానే నిర్ణయించిరి.

1880 సం॥ ప్రాంతములో కరువుకాలము లోక్షణ
లకు వచ్చినిరుపేక్షలుగా మెట్ట పరిగణ
ము. 8—8—8 గాను.

మూగాని 11—18—6 నాళ్ళాయంచుటి శిక్షితమో
మెట్ట 1—87 మూగాని 5—5—1 ప్రాపించబడినది
ఇట్టివిపాక్షదిగ్గుణము లన్నియుగాంచిన 1903
సం॥ కరవులో మెట్టు కాలమందుగా ప్రభుత్వము
వాని పర్యవేక్షణలో చదరిపోకి భూమిపలపాయము
నిరర్థంలో 11 వ భాగమాత్రముగా గ్రహించినట్లు
చెప్పబడెను. పరిశీలించుటయందు
యిదతెగకుండా భూర్తి అయిన వీరువుంటేతప్ప
తీసుకట్టుకూడదని తీర్మానము కాబడినది.

(భూమిశిస్తు విధానము (11-వ) (12-వ)
46 పేజీ) ఇట్లు రైతువారి సాధారణములయందు
భూమిశిస్తు విధానమునుగురించి సైన సమాజ్ఞ
విధమున మొదటనుంచి గ్యాజ్యాంగ రంగ నిపుణు
లచేత కాలానుగుణ్యముగ సంస్కరింపబడుచు
వచ్చినను ప్రస్తుతంవున్న శిస్తు రైతు భరించుటకు
సంతోషముగా యున్నదనిచెప్పుట కొంత సంశయాస్పదమే
గాను వ్యవసాయకుల ఆందోళన ప్రబలముగున్నది.
1345 ఫసలి ప్రకారం మద్రాసు రాజధానియందు
61,69582 మంది 1 కి 10 రూపాయల పట్టాదా
రులను 1824000 మంది 1 రూపాయకు లోబడిన
పట్టాదారులను గల చిన్నచిన్న రైతులతో సహా
పెద్దపెద్ద పట్టాదారులును ఈ ఆందోళనకు కార
కులను శిస్తుదర్శనల అంచనువారును అయివు
న్నారు. ఇక జమీందారి రైతుయొక్క భూమి
శిస్తునుగురించి చర్చించెదము-

(పశేషము)

జమీందారీ విచారణ.

సదరు విచారణకు తగువైన కృషిసల్పి రైతాం
గకర్తలవంటి యెన్నియో రాజకీయాలు వెలుకపడియుండు
అమాయకులగు జమీందారుల అంధకారమును,
చీల్చిచెండాడి ఒక్కపిలుపుతో రైతులను ప్రభా
వుకు రప్పించి, కాంగ్రెస్ ఆఫీసులో అహర్నిశ
కంబుబంను, రైతులకు సలహాదారుడై విచారణలో
యేంటి లాటుపాట్లు రానివ్వక, అయాయికి
రైతుబృందమునకు పట్టుకొమ్మయైనిల్చి కార్యము
సఫలీకృతముగాజేసిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్
జమీందారీ రైతు పునర్విచారణ కమిటీ కార్యదర్శి
అయిన శ్రీ కొచ్చర్లవేంకటేశ్వరశర్మగారికి,
ధన్యవాదములు. కార్యరంగమునందు వారికివుండు
వుత్సాహము, రైతులకు సలహాయిచ్చుట యందు
వారికివుండుదీక్ష, అధ్యవేక్షయములు, లక్షలకొల
దిగావుండు యీజమీందారీ రైతులను అవతరించి
వుండు అంధకారమును బాలభాస్కరునివలె వెలు
గును ప్రసరింపజేసి. ధైర్యస్థైర్యములు అలవడింప
జేసిన శ్రీశర్మగారిని యీ రైతుబృందము యెన్న
టికిని మరువలేదు. యింకను, శ్రీశర్మగారు
యెస్టేటుల్యాండు చట్టములో వుండు రైతుకాపు
అరికట్టడములను, ఆంధ్రరాష్ట్ర నిర్మాణాపేక్షితము
ప్రాచీన హిందూజీవ భాగ్యోన్నతియును, జమీం
దారుల పుట్టుపూర్వోత్తములను పాశ్చాత్యులుగా
వివిధ ప్రాంతములనుండి వచ్చివుండు రైతుబృందం
దెల్పుట చర్చించి అవసరము నిర్మాణములను జేప
కార్యము బోసేయురజేసిన శ్రీశర్మగారికి యింకె
సు, ధైర్యస్థైర్యములు యివ్వమడింపజేసి, చిరా
యుర్దై యీజమీందారీ రైతు సోదరులకు కాపుగా
నిల్చి తోటిరైతులనుండు వాట్లాటలు కలిగింప
కృషిచేయుటయందుకై శ్రీధరుడుండుని ప్రార్థించు
చున్నాము.

మువ్వాగు బలరామిరెడ్డి,
మల్లాం.



ప్రతివస్తువునిమోదను మా క్రెడ్ మ్యాకు
V. T. N. గుర్తింపుడు.

బుణ నివారణాచట్టము.

కొలది ప్రతులు మాత్రమే కలవు.

హైకోర్టు అట్యాకేటు వీరులకొండ వెంకట
వీశ్వరులుగారిచే వెనుకున సరియెంతర్జరూ- అంద
ని ఆకందిన 44 పేజీలగల పుస్తకమును వ్రాసియిచ్చుటకును.

వెల 2 ఆణాలు మాత్రమే
పోస్టేజి ప్రత్యేకము.

25 పుస్తకములు కొన్నవారికి కాపీవ వంతు
కమీషనివ్వబడును.

వివరప్రతులకోసము వ్రాయుము.

1. వెంకటగిరి — వీరకృ రామకృష్ణ
2. నెల్లూరు — జమీందారీ రైతు ప్రెస్
3. నూలూరుపేట—లచిసెట్టి వీరాస్వామిశెట్టి
మేనేజరు,

జమీందారీ రైతు, నెల్లూరు.

మదన కామేశ్వర లేహ్యం

ఇది మిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలి


గించుటలో యుత్తమ మయి
నది. మేహము, నిక్కాక్క,
నిస్సత్తువ, తుక్షనష్టము, మొద
లగు వాటిని ఖండించి, ధాతు
వృద్ధిని కలిగించుటలో
అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.
20 రూపాయలు డబ్బీ కు 1—4—0.
వి. పి. 0—7—0 క్యాష్‌గాను యుచితం.

పి. శ్రీ. వి. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

మహాత్ముని ప్రసాదము

"పుంసత్వ ఖర్జూరపు కాయలు"
"అమృతబిలా"

పురుషత్వమును పొందలేని యింద్రియములను
నుట్టివారు, వీర్యస్కలనము కలిగింది అనేకము
లయిన మందులకు కర్చయిన్ని మోసపోయిన
వారిలోగొంది కర్చయిన్ని పోగొట్టుకొని
స్త్రీలలోగంవింప కర్చయిన్నాను. 22 కాయలు
అమృతబిలాలకూ రు 6-0-0 పోస్టుఖర్చులకును.

రాజవైద్య H. M. కమాలుద్దీన్
కాళ్యాటకరంపోర్టు, చిత్తూరుజిల్లా.

జమీఖైతు దుస్థితికి కారణములు.

—అచంట గోపాలరావుగారు.

గవర్నమెంటు పద్ధతి చాలా వ్యత్యాసమున్నది జమీఖైతుల్యోగస్తుల బ్రతుకు దినదినగండముగా నుంటుటచే వారు శాసనాధిపతి సిటిబోల్బురాకి యుండకపోయిన వంద యిచ్చెదమని చెప్పలేరు. ప్రభుత్వ ఉద్యోగము వచ్చినది తిరగవిపో వాకి బ్రతుకు లేదు. జమీందారు దోలుగుపోతే పదకేమి, మరబ్రతుకే లేదో మనము యూహింపంజాలము ఉద్యోగస్తులే యుందరు. అందుచే జమీందారుల పాలన క్రమముగా నిండెను. వీనిలను జమీలకు వ్యత్యయము, అనగా ఖైతుకు నష్టము.

ప్రభుత్వమున్న గవర్నమెంటు పిస్తుకేటుగున్న జమీలతో కేటు యెక్కువతుపంగతి బాధ్యతలేదు. విస్సంకోచము. ఎక్కువకేటుగా పలుబంధర్యములేని యెక్కువ వర్షాధార భూములకు కూడా గోదావరి కాలువనీరు పారుభూముల కేటుకున్న యెక్కువ. ఈకేటు తీరమును బట్టి గాని పరిమితిని బట్టిగాని పంటనుబట్టిగాని చేసి నదిలాదు. ఖైతులతో ఖైతులను పోటీపెట్టి యెక్కువచేసిన కేట్లు. గ్రామములో పెంపగానికి అరములు (యిరాయములు) యిచ్చి వానిచే మొండుగా బాధాకేటుకు కవపా వ్రాయించుగొని మిగతా యూర్యంది ఖైతులకు నయాసు, భయాసు, దాక్షిణ్యమొకేకను, భేదదండోపాయములచేత పిస్తు కేట్లు యెక్కువచేసిరి. ఎవడైనా మొండివాడొకడు వ్యతిరేకముగా వడినచో అక్రమ సివిలు, క్రిమినలు కేసులెన్నియో వానిపై బహాయించి కోహోరనివింతుతాము. జమీందారున్న గడగడ వణకవలెనుగాని ఎదురు చెప్పడమా! తరతరాంజమీలో విశేష కాకీలంతకు కారణము అనుట పిస్తుకేట్లు హెచ్చుగానున్నవి" అని కోర్టు ఆఫ్ వార్డ్సువారే సన్ 1846 లీ రిపోర్టులో నిదేయ కప్పుకున్నారు.

సర్కారువారు చేయు వీటిపదుపాయములు శక్తి ధనము లేకపోవుటచే యే జమీందారుడు చేయజేదు. ఈపార్వారీపురం తాలూకాలో కొన్ని చెరువులు 50, 60 సం॥ ముండి మరమత్తేలేదు ఉద్యోగస్తులకు దీనిమిచ్చుట, చేమక్కాను చెల్లించుటయే కష్టసాధ్యమగు సమస్యలైనప్పుడు చెరువులు కాస్తులుగా మరమ్మత్తుచేయంజెట్లు! చెరువులు దిబ్బలయిపోవుటచే చెరువు గగ్నములు వ్యవసాయమునకు ఉపయోగింపమున్నారు.

సన్ 1846 లీ రిపోర్టులో మదరాసు ప్రభుత్వము పరిశీలించియు దాఖలించి అర్డరు జారీ చేసినారు. "ఉభుపాంతో 36828 యకరములు ఎక్కువగా సేద్యమైనది" ఇంత విస్తీర్ణములు తడుపుటకు క్రొత్త జలాశయములు చేయించుట తయారుచేయలేదు. ఉన్న చెరువులే చిన్నవై పోయినవి. ఆయకట్టులు కొద్దిగా పెరిగినని అందు చే నీరుదాలక పంటలు పోతున్నవి. ఇంతభూమి ఎక్కువ సేద్యమునకు వచ్చినప్పుడు క్రొత్తజలాశయములు నిర్మించుటవిధి. నీరులేని క్రొత్తసేద్యము ఎక్కువగుటల్ల పంటలకు మరింతచ్చును.

ఓరుపాం, మేరంగి, జమీలా 1 పాచెరువు 2. ప్రతాపగిరము, 3 [illegible] పాగిరము 4 గంగాపాగిరము, 5. కిష్ణాపగిరము 6. దర్ [illegible] వలస 8 కన్నపదోరలను 7. గారిపాగిరము మరియు చెరువులెద్దని వీటిపాదవు ఒక్కొ టిమైలుకు ఎక్కువగానుండును. వీడ్యమాత్రం కొన్నిగజములు. అనేక సం॥ లుండి మరమత్తు చేయంజను చెరువులు మెట్టలైపోయినవి. సారూరు జమీలో చెరువుల స్థితి యింతకన్నాహీనము మొత్తము అన్నిజమీలు జలాశయములు ఒకేరీతిగా వున్నవి కొన్నిజమీలలో మంచిచెరువులే కేవు. ఉన్నవాటిలోనా మరమత్తులేను భేద మంటే దబ్బాలేదు మరమత్తులకు రుసుములు పెంచిపెట్టుట జమీందారు పెద పెనివిదు మజ్ఞానము.

జలాశయములు మరమ్మత్తు చేయుపోవుటకు జమీందారుని అశక్తి, ధనము లేమితోడు పెరుగు పెంటు పెటిల్ మెంటు పన్నుయంత్రంగాని ఎస్టేటు ల్యాండు ఆక్టవందుగాని జలాశయములను విధిగా మంచిస్థితిలో నుంచవలయునన్న పద్ధతి చెప్పబడి యుండలేదు. పరీక్షగా పంటపోయినను కిస్తు వసూలుచేయు అధికారము జమీందారువున్నది కొన్ని జమీందారీలలో "పండిపా యెండిపా అందునిమిత్తము కిస్తులో మాఫుగా కోరవాడరు" అని యున్నది. ఎండినప్పుడు పంట పోయిపురు ప్రభుత్వమున్న గవర్నమెంటు ఖైతు పోవరుచు మిమత్తాధిపత్యమును హాయినున్నప్పుడు నిర్భాగ్యుడగు జమీందారీ కైతు ఎండిపా కిస్తు చెల్లింపుటకు పరుషాట్లు చెప్పనవిగాదు. బాధపడువానికే బోధపడును పంట పోయినప్పుడు సంపారి కూడా కొద్దో గొప్పో రిమిషను యిచ్చుటకు జమీందారైయుండి యెండిపా కిస్తు వసూలుచేయు పద్ధతి వారి అసాధారణ నిరంకుశాధికారమును తెలియజేయుచున్నది ఖైతు రక్తమును పెలగవలె పీల్చి జమీందార్లు బాధపడి తిప్పలు కొనుట యెట్లు!

ఈ 10 సంల నుండి పంటలు పండకపోవుట చేతను యే జమీలోనైనా గ్రామ కాలకన్న కొందు మూడు చేట్లు బకాయి పెరిగినది. యీ బకాయి తీర్చు మార్గమెట్లు? హాలంటే చెల్లి రుటు క్లిష్టసాధ్యమైనప్పుడు పాత బకాయి బాకీలు చెల్లించుట యెట్లు? వీటికి తోడు డిక్రీ సొమ్ము చెల్లించుటయెట్లు! ముదుపులు పెట్టుకొని వ్యవసాయముచేయుచు యేటి కేడాది సంసారము వీడుచు వైజమీందారీఋణముల తీర్చుట ఖైతుకు బహుకష్టము, అసాధ్యము.

జమీందారుని సిస్తువసూలు పద్ధతిలను నిరంకుశాధికారము వలన ఖైతుకు జమీందారునకు పరస్పర భేదములు పెరిగినవి. కాంగ్రెసు ప్రభుత్వము ఈరాండు లెగలవారికి రాకిపామా చేయ బలదనము అనేక అద్దంకులు ప్రాప్తమగుచున్నవి ఖైతుకు మేలుచేసి తనప్రక్కకు త్రిప్పుకొందామని తలంపు జమీందారునకు లేదు. బలాత్కారములు బాగుచేసి ఖైతుహృదయమును ఆకర్షించుటకు జమీందారునకు డబ్బులేదు. పూర్వమొక్కన్న బాకీల ఖర్చులు ప్రతి జమీందారునకు యెక్కు-

వారుము. అని యుద్ధానంతరము జరిపివగాని పోయిటీలు వారికి గౌరవముండదని వారియూహ. ఇట్లొళ్ళుపు పెట్టుకొని జలాశయములు మరమ్మత్తు చేయుట యెవ్వరు చెయ్యరు జరగవేరదు. అని కలలు వార్త.

జమీలలో చెరువులు పెరుగుటంటు పెట్టుట మిట్టుకు పూర్వము పుట్టినవి. వాటికి ప్రవ మయిన మరమ్మత్తు లేకపోవుటచేతను పిస్తుకు అధికపడి చెరువుపైనుండు భూములు పెట్టుకొనుటకు యిచ్చుటచేతను ప్రతియేటా దున్న మన్నారుకు వర్షమునిమి అనుభవ భూములుండి మన్నమాలెచ్చి చెరువులలోపలి కేసి కేటుచేయుచుండెను. క్రమ దురవస్థచేతను జమీందారుని దుంగకేతను చెరువుక్రిందుండు భూమి (ఆయకట్టు) అనగా గ్రామస్థ బంజరుభూములు ఆయకట్టుగానగా పీటికి పిస్తువిధించబడెను. మరమ్మత్తులేక చెరువులు చిన్నవైపోయినవి కాని ఆయకట్టు పెరిగినది. చెరువునీరు ఆయకట్టంతటికి సరిపడునా సరిపడదాయను అంచనాచేయుయిం జనీయరు ఉద్యోగస్తులెవరు? భూమి యెక్కువ అయిందన్న యధాశక్తి క్రమమున్న పిస్తు ఎక్కువ కస్తున్నదన్న దురాశ జమీందారునకు పుట్టినవి. గుడ్డికన్న గుప్పెడెందుని యిరువురకు బోధపడలేదు.

నీటివసతులు బహుశీఘ్రముగా నున్నవని తెలుసుకొని పంటలు పండించుటను పాశ్చ్యములవలన భోపించుచున్నది ఇటాలాలా చెరువులు చూస్తే హాస్యాస్పదముగాను సామాన్యవిషయముగాను యున్నవి నీటివసతులుబో మరమ్మత్తులవలన తొందరు నష్టపోయేవారు జమీందారనే గుర్తించవలెను. రాజుకు అధిరాజువు రయిగు, ఖైతుకు అధిరాజువు భూమి, భూమికి అధిరాజువు సీరు. దేశారోగ్యమునకు ప్రజల వైశ్వర్యమునకు ముఖ్యాధారము నీరుగాన అట్టి నీటి యవదల శ్రద్ధవహించకుండుట కడు శోచనీయము.

జమీకా జలాశయములు మంచి స్థితియుండుంచవలెనన్న 10 సం॥ వరకు రూపాయలో ఇల్లంవంతునను తెరుపరి ప్రతియేటా రూపాయికి ఎనిమిదవ కంటును మరమ్మతు విషయమయి ఖర్చుపెట్టినచో దేశము సుభిక్షముగా నుండును.

జమీకా ఖైతుల స్థితి కాసుపదరలెవన్నచో ప్రస్తుతి హెచ్చుకిస్తు చేట్లు తగ్గించవలెను. పరీ సెటిల్ మెంటు అయేవరకు రూపాయిలో 6 అణాలవంతున రిమిషను యివ్వవలెను. దీనివల్ల బకాయి లేక కిస్తు వసూలగును.

సిటి వసతులు అనేక సం॥లుండి మరమ్మత్తులేని కారణముచేతను, ప్రభుత్వము గవర్నమెంటువారు సీటి సదుపాయములు చేస్తారుయున్నమ జమీదారు ఉపేక్ష చేయుటచేతను, ధరలు మాంద్యము



"అంతర్యామి పేరినే భగవంతుడు"

4 వ పేజీ కొరవ.

ఒక ఉన్నత వార్తాపత్రికలో ఈ అభిప్రాయాలు వార్తారూపంలో పొక్కినప్పటికీ దీనిని ఖండించి

భూస్వామి హోదా వున్నవిధిలించి ఈ పోటీమండి పెంచడానికి కొర్పొరేషన్ విధాన నిర్ణయాన్ని వివరించమన్న దాని ప్రతినిధులంగానము అభిప్రాయం ఇచ్చారని అభ్యంతరాలు భూస్వామి హోదాకు తెలుసు విలువైన ఖనిజాలు దొర్లుతుంటాయని మచాత్తరమిందని ఆగొప్పతనం గనిపెట్టి పత్రికలద్వారా కూడా చెప్పుకోవాము.

పాశ్చాత్యుల స్వభావసిద్ధమైన ఖనిజాలను ప్రకృతి వాతావరణము అనుకూలమైన ఖనిజాలను అవసరమని భూస్వామి హోదా వర్గాన్ని మెచ్చుకుంటారు. ముఖ్యమని తలపోస్తారు

అంతేకాదు. వీరు నిజ అభిప్రాయాన్ని అలంకరణ చేసుకొని ప్రమాణం చేసుకుంటారు.

కాని ఒక్కమాట.

మాను దొర్జన్యం ఎక్కడమానిన చాందవము దురుంది. గాలిలో ఎగురుతోంది దివిసీమ మాట్లాడుకుంటున్నాము సైనిక్ వృద్ధి- ఆయుధాలు పెరగడం- మారణహోమం- మానవుల్లో- విషజ్వాలలాడి- రక్తపుమరుగు నీవు ఒక్కటిక్రైనా తెలుసుకుంటావు ఆయుధాలులేని ఖనిజాలను ఆయుధపరికరంగల ఖనిజాలను కంటి ఎన్నో రెట్లు శక్తివిధాల గొప్పవని మంచిదని తెలుసుకుంటావు.

మాలో ఖనిజాలను ఒప్పుకోడం అంటే ఆబొక యిన్ స్టింక్టులాంటిది ఖనిజాలను తిన్న తరువాతనే అలవడింది. దాని ఆత్యుత్కృష్టములం దడీణాఫ్రికాలో తెలుసుకోవచ్చు.

అప్పటినుంది విశ్వ ఖనిజాలను పట్టరి అవరించిన భూక్తిగా శాశ్వతాన్ని. ఖనిజాలను తీసుకుంటానికి ఎంతో తర్పీదు ట్రైనింగు కావాలి. ఆ ట్రైనింగు అవడం ఖనిజాలను ట్రైనింగు కంటే చాలకష్టతరము.

అగ్నిలాంటిది అన్నమాట ఆ ట్రైనింగుకు మొదట చావని ధైర్యభక్తి వుండాలి. సహనము యిన ప్రేమనువుండాలి. దేవుడిమీద భక్తివున్నవాడు పాపకార్యాలు- దుశ్చర్యలచేయడం చేయడు దేవుడి పేరిట.

కత్తిమీద ఆధారపడదు కాని దేవుడిమీద పూర్ణవిశ్వాసం వుంటుంది. దేవుడిమీద భక్తివున్నవాడికి అధైర్యం దగ్గరకురాదు. అసలు చావుండదు. నిర్భీతి ఎంతో భయపడడు ఒక దేవునికి తప్ప.

నెల్లూరుజిల్లా ఒడ్డె మహాసభ.

19 తేది శాస్త్ర అమలాపురంలో పట్టెపు కొండయ్యగారధ్యక్షతను జరిగింది. ప్రతినిధులు, ప్రేక్షకులు అయిదారువందల మందికి పైగా వచ్చిరి.

అమలాపురం నుండి అంకయ్యగారు భోజన సౌకర్యాలు చేసిరి.

పూలూరు వెంకట్రెడ్డి గారవ్యక్తగారు ధర్మార్థముగా మజ్జిక సప్లయిచేసిరి.

—ఒక ప్రతినిధి.

యినమ పిస్తులు జాఫారీయంటు చేసిని, అవసరమగు పనులస్వల్ప మొత్తములకుకూడా చాలాకాలము తెచ్చి వృధాగా ఖర్చులు తగిలించుటచేతను ఎమీ కైతు ఏమి లీకుపాడును చూచ్చాడు గాన పైన పేర్కొనిన ప్రకారం కైతుకు సదుపాయములు కలిగి జమీందారునకు యెక్కువలాభము.

వచ్చుచున్నది. తేదీ నిరీక్షింపుడు

కుబేరా ఫిలిమ్స్‌వారి తెలుగు పౌరాణిక చిత్రరాజం.

★ భక్త మార్కండేయ ★

తారాగణం.

గగ్గయ్య—
రాయప్రోలు—
జ.య. స్వామి—
జి రాధాక్రిష్ణయ్య
రామకృష్ణశాస్త్రి
ఘంటశాల
శ్రీరంజని
శాంతకుమారి
శకుంతల

●

డైరక్టర
చిత్రపు నారాయణమూర్తి బి. ఎ

ప్రొడక్షన్ డైరక్టరు:
ఏ. గోపాల్‌రావు
కె. గున్నయ్య

ఆర్టు డైరక్టరు:
టి. వి. యస్. శర్మ
విశ్వనాథ కవిరాజు

*



మే ఆఖరులో విడుదల.

Apply For Booking:

Kubera Films Ltd.,

Landons Gardens,
84 Punamalli High Road, MADRAS.

Printer Publisher and Editor:— N. V. Rama Naidu Zamin Ryot Press 168 Dandavari St. Nellore.